# Rs 5 meal centre at Siddipet

## Finance Minister T Harish Rao inaugurates 'Bhojanamrutham Centre' at Rythu Bazar

STATE BUREAU
Siddipet

Finance Minister T Harish Rao on Tuesday inaugurated 'Rs 5 Bhojanamrutham Centre' at Rythu Bazar in Siddipet on Tuesday.

Making it a unique Rs 5 meal stall, the management (ISCKON), following the Finance Minister's call, decided not to use plastic at all and will instead serve the meals and water in steel plates and glasses.

Speaking on the occasion, Rao said they decided to introduce the facility for the benefit of farmers who were coming to the Rythu Bazar to sell their vegetables. Later, the Minister interacted with the farmers to know about their issues and whether they were getting remunerative prices for their produce or not. As the farmers complained about the falling prices of tomatoes, Rao assured them that all efforts would be made to provide all help to the farming community. He also distributed dustbins to all the vendors to enable them dispose of the waste properly. Earlier, Harish distributed dictionaries to students at the Government School, Indira Nagar. The dictionaries were distributed with the help of FTCCI (Federation of Telangana Chamber of Commerce and Industry). The students were also sensitised on the need to ensure proper disposal of waste and shunning plastic in day-to-day life.




*Finance Minister Harish Rao during the distribution of dictionaries to the students at government school, Indira Nagar in Siddipet on Tuesday with the help of FTCCI.*

# Harish Rao takes part in development programmes



HANS NEWS SERVICE

**Siddipet:** "The change in the society should with us and it should commence from here," Finance Minister Harish Rao said here on Tuesday. He participated in several awareness programmes, including one on wet and dry waste segregation and plastic ban in the ward-1 of the municipality. The Minister was accompanied by Municipal Chairman Rajanarsu, Additional Collector Muzammil Khan, Municipal Commissioner Srinivas Reddy and Dr Shanti. Rao inaugurated the 'Steel Bank' for the ward people.

The Minister also inaugurated the Rs 5 per meals programme at Rythu Bazar. Plastic-free plates and glasses are being provided in association with Hare Rama Hare Krishna organisation. Later, the Minister participated in the distribution of dictionaries to the students, organised by FIT Sea at Indira Nagar Government High School. Harish Rao said that change in children would change families and the town itself. He suggested that teachers educate children on harmful effects of plastic use every day in schools. He urged the students to plant a sapling on their birthday and also plant saplings in memory of others.






ఈనాడు
epaper.eenadu.net

# స్వచ్ఛతలో భాగస్వాములం అవుదాం

☛ రోజూ ఐదు నిమిషాలు 'చెత్త'కు కేటాయించండి
☛ అన్ని వార్డుల్లో స్టీలు బ్యాంకులు ☛ మంత్రి హరీశ్‌రావు



టిఫిన్ బాక్సు, జ్యూట్ బస్తా అందజేస్తున్న రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట, న్యూస్‌టుడే:** 'సిద్దిపేట పురపాలికలో ఉత్పత్తి అవుతున్న చెత్తాచెదారం బుస్సాపూర్ డంపింగ్ యార్డులో గుట్టలుగా పేరుకుపోతోంది. నిత్యం 40 టన్నుల చెత్త అక్కడికి తరలుతోంది. తడి, పొడి చెత్తను వేరు చేయడం సవాల్‌గా మారింది. అక్కడ ఈ ప్రక్రియ చేపట్టేది మనుషులే. అదేదో ఎవరికి వారు ఇంట్లోనే ఓ ఐదు నిమిషాలు కేటాయిస్తే తడి, పొడి చెత్తను వేరు చేయలేమా..? తప్పకుండా చేయవచ్చు. దానికి కావాల్సిందల్లా వజ్రసంకల్పం...' అని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. సిద్దిపేటలో చేపట్టిన చెత్తపై ..మిగతా 2లో

Date : 11/03/2020 EditionName : TELANGANA( SIDDIPET ) PageNo : Page 01

ఈనాడు
epaper.eenadu.net

# స్వచ్ఛతలో భాగస్వాములం అవుదాం

(మొదటి పేజీ తరువాయి)
కొత్త సమరంలో భాగంగా ఒకటి, 14, 22, 32వ వార్డుల్లో మహిళలు, వివిధ మత గురువులు, బల్దియా ఉద్యోగులు, ఆర్పీలు, వివిధ వర్గాలతో మంగళవారం అవగాహన సదస్సులు చేపట్టారు. సదస్సులకు హాజరైన హరీశ్‌రావు మాట్లాడుతూ... బల్దియా ద్వారా రెండు చెత్త బుట్టలు ఇచ్చాం. ప్రస్తుతం మరో రెండు చేతి సంచులు ఇస్తున్నాం. వాహనాలు పంపిస్తున్నాం... మా తరవున అన్ని చేస్తున్నా... చెత్తను వేరు చేసి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. చెత్త నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే జరిమానా వేద్దామా..? అని ప్రశ్నించారు. ఏ ఇంట్లో నుంచైనా చెత్తను బల్దియా వాహనానికి ఇవ్వకపోతే రూ.100 జరిమానా, ప్లాస్టిక్ వాడితే రూ.500 జరిమానా విధిస్తామన్నారు. బెంగళూరులోని ఓ కాలనీలో పర్యావరణవేత్త డాక్టరు జ్యోతి చెత్త నిర్వహణలో అనూహ్య మార్పు తీసుకొచ్చారని... అదే ప్రక్రియ సిద్దిపేటలో చేపట్టాలని ఆరు వార్డులను ప్రయోగాత్మకంగా ఎంపిక చేశామన్నారు. ఇందుకు ప్రజలు సహకరించాలన్నారు. పట్టణంలో భూగర్భ మురుగునీటి వ్యవస్థ నిర్మాణం పూర్తి కావస్తోందని, వినియోగంలోకి వచ్చాక మురుగు పైకి కనపడదు. దీంతో దోమలు, ఈగల రహిత పట్టణంగా మారుతుందన్నారు. మార్కెట్‌కు వెళ్తే ఇంటి నుంచి తప్పక సంచి తీసుకెళ్లాలన్నారు. మటన్, చికెన్ స్టీల్ డబ్బాల్లోనే తీసుకురావాలన్నారు. పట్టణంలో స్టీలు బ్యాంకులు ఏర్పాటు చేస్తున్నామని, పళ్లాలు, గ్లాసులు అందుబాటులో ఉంటాయన్నారు. శుభాకార్యాల్లో ప్లాస్టిక్ గ్లాసులు, పళ్లాల వినియోగం ఆపాలన్నారు.



సిద్దిపేట ఇందిరానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిఘంటువులను అందజేస్తున్న మంత్రి

### పోలీసులు కౌన్సెలింగ్ ఇవ్వాలి..

పారిశుద్ధ్య కార్మికులు నిజమైన ప్రజాసేవకులు అన్నారు. వీరి సేవలు వెలకట్టలేనివన్నారు. చెత్త వాహనాల వెంట ఆ వార్డులోని బీట్ కానిస్టేబుళ్లు వారంలో ఒకసారి వెళ్లాలన్నారు. చెత్త సేకరణ సమర్థవంతంగా నిర్వహించడానికి ఇది దోహదం చేస్తున్నారు. చెత్త బహిరంగంగా పడవేసిన వారిని స్టేషన్‌కు తీసుకెళ్లి కౌన్సిలింగ్ ఇచ్చి వదిలి వేయాలన్నారు. వార్డు పోలీసు అధికారులు క్రియాశీల పాత్ర పోషించాలన్నారు. ప్రతి వార్డులో పది చోట్ల వార్డు పోలీసు అధికారి, జవాను, తాగునీటి సరఫరా, విద్యుత్‌శాఖ బాధ్యుడి పేరు, ఫోన్ నంబర్లు గోడలపై రాయించాలన్నారు. ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆర్పీలను కూడా స్వచ్ఛ ఉద్యమంలో భాగస్వామ్యం చేయాలన్నారు. గుడుల్లో డివైన్ కంపోస్టు పేరిట సేంద్రియ ఎరువు తయారు చేయాలన్నారు. ప్లాస్టిక్ తీసుకొస్తే పూజలు చేయరాదన్నారు. బెంగళూరుకు చెందిన పర్యావరణవేత్త డాక్టరు శాంతి మాట్లాడుతూ... బెంగళూరులో చైతన్య కార్యక్రమాలతో తాము తీసుకొచ్చిన మార్పును వివరించారు. సిద్దిపేటలోనూ దాన్ని సాధించి తీరుదామన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఉత్సాహంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, గైనకాలజిస్టు మీనాక్షి భారత్, బల్దియా ఛైర్మన్ కడవేర్గు రాజనర్సు, ఏఎంసీ ఛైర్మన్ పాల సాయిరాం, బల్దియా కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు బర్ల మల్లికార్జున్, ప్రవీణ్, చిప్ప ప్రభాకర్, దూది శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వెయ్యి మందికి నిఘంటువుల పంపిణీ

పిల్లలతోనే కుటుంబాల్లో మార్పు వస్తుందని మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేటలోని ఇందిరానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫెడరేషన్ ఆఫ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో రూ.3 లక్షలు వెచ్చించి వెయ్యి మందికి నిఘంటువులు అందజేశారు. సంస్థ ప్రతినిధులు కరుణేంద్ర జాస్తి, శ్వేతి నర్వరీ, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్, ప్రిన్సిపల్ రామస్వామి పాల్గొన్నారు.

S
సేవచేయుటకు
జీతం: 13 వేలు
9000383555/

Date : 11/03/2020 EditionName : TELANGANA( SIDDIPET ) PageNo : Page 02

# తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్‌ను మించిపోయాయి

## విద్యార్థుల సర్వముఖ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది

## ఎఫ్‌టిసిసిఐ సిఎస్ఆర్ కార్యక్రమంలో ఆర్థిక మంత్రి టి.హరీశ్‌రావు




**సిద్దిపేట, మార్చి 10, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో రెసిడెన్షియల్ మరియు ప్రభుత్వ పాఠశాలలు గత రెండేళ్లుగా అభివృద్ధి చెందాయని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు.ఈ కళాశాలలలోని సౌకర్యాలు ప్రైవేట్ పాఠశాలలతో పోటీ పడుతున్నాయని వివరించారు. ఈ పాఠశాలల్లో కొన్ని ప్రైవేట్ కాన్వెంట్ పాఠశాలలను అధిగమించాయని నేను సంతోషంగా చెబుతున్నాను అని సిడిపేటలోని జెడ్పిహెచ్ స్కూల్ ఇందిరానగర్‌లో జరిగిన ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్టిసిసిఐ) సిఎస్ఆర్ కార్యక్రమంలో ఆర్థిక మంత్రి టి హరీష్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్టిసిసిఐ తన సిఎస్ఆర్ కార్యకలాపాల్లో భాగంగా 1000 ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ డిక్షనరీలను సిద్ధిపేటలోని జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులకు పంపిణీ చేసింది. బోర్డుల పరీక్షకు విద్యార్థులు బాగా చదువుకోవాలని టి.హరీష్ రావు కోరారు. 'ప్రభుత్వ పాఠశాలలు ఒక్కపుడు పేలవమైన ప్రచారానికి విద్య, ప్రసిద్ధి చెందాయన్నారు. గత సంవత్సరం ఎస్ఎస్సి పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలలు అద్భుతమైన పనితీరును ప్రదర్శించడం ద్వారా ప్రైవేటు రంగంలో తమ సహచరులను మించిపోయాయినట్లు తెలిపారు. విద్యా శాఖ తీసుకున్న చర్యలు రాష్ట్ర నిరంతర కృషికి కారణమని చెప్పవచ్చన్నారు. పదవ తరగతి విద్యార్థుల పనితీరును మెరుగుపరచడంపై విద్యా శాఖ ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వివరించారు. ప్రతిరోజూ రెండుసార్లు ప్రత్యేక తరగతులు నిర్వహించడం, విద్యార్థులకు సమయానికి స్నాక్స్ అందించడం వంటివి ముఖ్యమైనవన్నారు. ఈ ఏడాది నా నియోజకవర్గంలో సిఎస్ఆర్ ప్రయత్నాలకు సహకరించినందుకు ఎఫ్‌టిసిసిఐని తెలంగాణ ప్రభుత్వం తరపున అభినందిస్తున్నట్లు తెలిపారు. సిద్దిపేటలోని ఇందిరానగర్లోని జిల్లా పార్షద్ స్కూల్



కో-ఎడక్టేయన్ మొత్తం 1006 మంది విద్యార్థులు ఉన్నారు. ఇది 6–10 తరగతి నుండి స్టూడెనస్ట్ నేర్పుతుంది. ఈ పాఠశాలలో 34 మంది సిబ్బంది ఉన్నారు. తాజా ఇంటిగ్రేటెడ్ మరియు పూర్తిస్థాయి సైన్స్ ల్యాబ్, ఆధునిక మరుగుదొడ్లు, ప్లాంట్లు, పూర్తిగా కంప్యూటరీకరించిన యంత్రాంగంతో కూడిన ఆడిటోరియం కలిగి ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ ఎఫ్‌టిసిసిఐ కర్నేందు ఎస్ జస్టి మాట్లాడుతూ వాణిజ్యం మరియు పరిశ్రమలకు నిరంతరాయంగా సహాయాన్ని అందించే ఉద్దేశ్యంతో 1917 లో ఎఫ్టిసిసిఐ స్థాపించబడిందని తెలిపారు. ఇప్పుడు ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో. ఎఫ్‌టిసిసిఐ తన సభ్యుల పరిశ్రమ,సమాజాల పట్ల అచంచలమైన నిబద్ధతను ప్రదర్శించిందన్నారు. మేము మా సభ్యులకు ప్రాతినిధ్యం వహించడానికి ప్రభుత్వంతో నిమగ్నమై ఉన్నామని, మొత్తం శతాబ్దం పాటు అర్థవంతమైన పరస్పర చర్య ద్వారా మార్పును ప్రారంభించడంలో కీలక పాత్ర పోషించామన్నారు. మేము మా ఎఫ్‌టీసీసీఐ సిఎస్ఆర్ విభాగం ద్వారా ప్రభుత్వ, వివిధ సంఘ కార్యక్రమాలతో భాగస్వామ్యం చేశామన్నారు. ఆర్థిక శాఖ మంత్రి టి.హరీష్ రావు ప్రోత్సాహంతో ఈ పాఠశాల కార్యక్రమంలో భాగం కావడం మాకు గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్టిసిసిఐ ఉపాధ్యక్షుడు కె.భాస్కర్‌రెడ్డి, ఐడిసి కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గారిమెల్ల, ఐసిసి కమిటీ విక్రమ్ దగ్గా, కోటి చైర్ ఖ్యాతి నారావణే, సిఇఒ ఎఫ్టిసిసిఐ వీణా, ఎఫ్‌టిసిసిఐ జాయింట్ డైరెక్టర్, జెడ్పిహెచ్ఎస్ ఇందిరానగర్, సిద్దిపేట విద్యార్థులు పాల్గొన్నారు.